# వార్ వన్ సైడే

- కారు స్పీడుకు ప్రతిపక్ష పార్టీల దిగాలు
- నవరత్నాల మ్యానిఫెస్టోతో ఓటర్లను చైతన్యం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ, తనయుడు విక్రమ్‌రెడ్డి

గుమ్మడిదల, నవంబర్ 6: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రకటించిన నవరత్నాల మ్యానిఫెస్టోను ఓటర్లకు ఆయన సతీమణి గూడెం యాదమ్మ, తనయుడు గూడెం విక్రమ్‌రెడ్డి వివరిస్తూ చైతన్యం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలను నమ్మొద్దని అవి సముద్రంలో మునిగే పడవలని నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తున్నారు. సోమవారం మండలంలోని బొంతపల్లి, వీరభద్ర నగర్, వీరన్నగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా వారు ప్రచారం నిర్వహించారు. వందలాది మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల ప్రచారం తన ఉనికి కోసమే తప్ప ప్రజల అభ్యున్నతికి కాదని వివరించారు. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని మరోమారు గులాబీ జెండా ఎగురవేసేబాధ్యత ఓటర్లదే అన్నారు. సీఎం కేసీఆర్ సర్కారుకు మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించి మహిపాల్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ సద్దిప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, సర్పంచులు ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, మమతావేణు, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సద్దివిజయభాస్కర్‌రెడ్డి, ఇందెల సురేందర్‌రెడ్డి, మహ్మద్‌హుస్సేన్, గ్రామ కమిటీల అధ్యక్షుడు ముద్దంగుల గోపాల్, తులజాల్‌పూర్ అశోక్, నాయకులు మడపతిగణేశ్, మడపతి చంద్రశేఖర్, మోహన్, యాదగిరి పాల్గొన్నారు.

**గూడెం మహిపాల్ రెడ్డిని మళ్లీ గెలిపించాలి**

అమీన్‌పూర్, నవంబర్ 6: బీఆర్‌ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గం అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి గూడెం యాదమ్మ, అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహగౌడ్ సతీమణి నందారం ఉమారాణి, నందారం లలితారమేశ్‌గౌడ్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఇంటింటికీ ప్రచా రం నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



అమీన్‌పూర్ : కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న గూడెం యాదమ్మ

**ఇంటింటికీ ప్రచారం**

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం చేశారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యుడు తలారి రాములు, బీఆర్‌ఎస్ నాయకులు నల్ల మాధవరెడ్డి, తుమ్మల ప్రతాప్‌రెడ్డి, సన్నాయిల యాదగిరి, బాబా, కొల్లూరు యాదగిరి, చౌటకూరి మహిపాల్ రెడ్డి, దాస్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి**

ఎమ్మెల్యేకు మద్దతుగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఆయన సతీమణి తుమ్మల సునీతారెడ్డి మున్సిపల్‌లోని 10వ వార్డు సాయి కాలనీలో స్థానిక కౌన్సిలర్ బోయిని బాలమణీ బాలరాజ్‌తో కలిసి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గూడెం మహిపాల్‌రెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు.

## ప్రచారానికి మేము సైతం

పటాన్‌చెరు, నవంబర్ 6: ప్రచారానికి మేము సైతం అంటూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఎన్నికల సమరంలో పాల్గొంటున్నారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ, కుమార్తె కొలన్ రాజేశ్వరి చంద్రశేఖర్‌రెడ్డి, చిన్నకోడలు పల్లవీ విక్రమ్‌రెడ్డి, తమ్ముడి కుమారులు గూడెం సంతోశ్‌రెడ్డి, గూడెం సందీప్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ ఇంటింటికీ తిరిగి ఓటర్లను కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే కూతురు చేస్తున్న ప్రచారం మహిళ ఓటర్లను విశేషంగా ఆకర్షిస్తున్నది. జట్లుగా విడిపోయి నిర్వహిస్తున్న ప్రచారం అందరినీ ఆకట్టుకుంటున్నది. చేసిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారు ఓటర్లకు వివరిస్తున్నారు. ఓటర్ల నుంచి భారీగా స్పందన వస్తున్నదని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఆనందంగా వివరించారు.



పటాన్‌చెరు : ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ఎన్నికల ప్రచారం



గుమ్మడిదల : వీరన్నగూడెంలో కారుగుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని కోరుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

# ఖాళీ అవుతున్న కాంగ్రెస్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- ఎమ్మెల్యే సమక్షంలో భారీగా చేరికలు
- బీఆర్‌ఎస్‌లో చేరిన సఫానదేవ్

**పటాన్‌చెరు బృందం, నవంబర్ 6 : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రకటించిన మ్యానిఫెస్టోకు ఆకర్షితులై యువకులు, కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో భారీగా చేరారు. సోమవారం గుమ్మడిదల, జిన్నారం మండలాల్లోని యువకులు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. రామచంద్రాపురం పరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలోని కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం సభ్యులు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు.**

**అమీన్‌పూర్ మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిన్నారం మండలంలోని నల్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలో కి ఆహ్వానించారు.**



జిన్నారం : కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



గుమ్మడిదల : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న అన్నారం గ్రామానికి చెందిన యువకులు



పటాన్‌చెరు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని సత్కరిస్తున్న సఫాన్‌దేవ్



రామచంద్రాపురం : పార్టీలో చేరుతున్న వారికి గులబీ కండువా కప్పి ఆహ్వనిస్తున్న ఎమ్మెల్యే గూడెం



అమీన్‌పూర్ : కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వనిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## అక్రమ కట్టడాల కూల్చివేత

పటాన్‌చెరు, నవంబర్ 6 : పోచారంలో పెద్దవాగు బఫర్‌జోన్‌ను అక్రమించి నిర్మిస్తున్న కట్టడాలను అధికారులు కూల్చివేస్తున్నారు. సోమవారం మండలంలోని పోచారం గ్రామంలో డీఎల్‌పీవో సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్‌శాఖ ఏఈ ప్రదీప్, రెవెన్యూశాఖ ఆర్ఐ ఖాజా, పోలీసుశాఖ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం కూల్చివేతలు నిర్వహించింది. పెద్దవాగు బఫర్‌జోన్ సర్వే నంబర్ 62/26లో అక్రమంగా ఇండ్లను నిర్మిస్తున్నారు. భారీ సంఖ్యలో ఇండ్ల నిర్మాణాలు జరుగుతుండటంతో అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఈ మేరకు కలెక్టర్ శరత్ ఆదేశాల మేరకు డీఎల్‌పీవో ఆధ్వర్యంలో అధికారులు జేసీబీలతో వాగు బఫర్‌జోన్‌లోని నిర్మాణాలను కూల్చడం ప్రారంభించారు. ఈ మేరకు 15నిర్మాణాలను పాక్షికంగా కూల్చారు. కూల్చివేతల సందర్భంగా మహిళలు, ఇండ్ల నిర్మాణదారులు జేసీబీ వాహనాలకు అడ్డం పడి కూల్చివేతలు నిలిపివేసే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని పక్కకు జరిపి కూల్చివేతలు కొనసాగించారు. తాము మాజీ సైనికుల వద్ద ఆ ప్లాట్లను కొనుగోలు చేశామని పలువురు అధికారులకు వివరించారు. బఫర్‌జోన్‌లో నిర్మాణాలు తప్పని అధికారులు వారితో అన్నారు. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు కూల్చాల్సి ఉండగా, అధికారులకు తమవద్ద అనుమతి పత్రాలున్నాయని పలువురు ముందుకు రావడంతో అధికారులు వారికి రెండు రోజుల్లో డాక్యుమెంట్లు తమకు చూపించాలని సూచించి పనులు నిలిపివేశారు. బఫర్‌జోన్‌లో, ప్రభుత్వ భూముల్లో, అసైన్ భూముల్లో కబ్జాలు చేసి నిర్మాణాలు జరుపుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని మరికొందరు అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు తాత్కాలికంగా విరామం ఇవ్వడం సందేహంగా ఉందని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పటాన్‌చెరు ఎంపీవో హరిశంకర్‌గౌడ్, గ్రామ కార్యదర్శి సంగీత, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



పోచారంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికార బృందం